



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
ఎన్టీఆర్ కృష్ణా
మంగళవారం 4 నవంబర్ 2025 పేజీలు 8



### తుఫానుకు తట్టుకుని
# గట్టెక్కిన రైతన్నలు

- మొక్కవోని దీక్షతో లాభాల బాటలో రైతులు
- సరికొత్త వరి వంగడాలతో లాభాలు ఆర్జించిన వైనం

**గుడ్లవల్లేరు, నవంబర్ 3, మేజర్ న్యూస్ :** మొంథా తుఫానుతో కొట్టుకుపోయి రైతులు వేసిన పంట పొట్ట దశలో వర్నార్పణమైందని గగ్గోలు పెడుతున్న ఈ తరుణంలో గుడ్లవల్లేరు మండలంలో కొందరు రైతులు వరి సాగులో లాభాలను ఆర్జించి పలువురు రైతులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు ఈ రైతులు. వారిలో కౌతవరంకు చెందిన వల్లభనేని బాబూరావు, వడ్లమన్నాడుకు చెందిన శేషం వెంకటేశ్వరరావు పలువురు రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వరి సాగులో వచ్చిన తుఫానును తట్టుకుని మొక్కవోని దీక్షతో లాభాల బాటలో ఈ రైతులు ఉన్నారు. గుడ్లవల్లేరు మండలంలోని కౌతవరంకు చెందిన వల్లభనేని బాబూరావు అత్యధిక వరి దిగుబడులు సాధించారు. తుపానుకు వచ్చే ఈదురు గాలులకు నేలకు వాలనటువంటి కేఎన్ఎమ్ 12368వరి రకం విత్తనాన్ని ఈ రైతు పండించారు. ఈ రకం ఎక్కువ దిగుబడులు ఇస్తుందని చెప్పటంతో 2

# అలసత్వాన్ని సహించను

- అనుమతి లేకుండా గ్రీవెన్స్కు గైర్హాజరయితే చర్యలు తప్పవు...
- అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలకు పరిష్కారం చూపాల్సిందే..
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, నవంబర్ 03, మేజర్ న్యూస్ : అర్జీల పరిష్కారంలో అలసత్వాన్ని ఎట్టిపరిస్థితుల్లోను సహించబోనని పునరావృతం కాకుండా అర్జీలకు పరిష్కారం చూపాల్సిందేనని, అనుమతి లేకుండా గ్రీవెన్స్కు గైర్హాజరయితే చర్యలు తప్పవని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను హెచ్చరించారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియలు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆర్జీదారుడు పెట్టుకున్న నమ్మకానికి బలం

మిగతా 2లో...



# 5న కార్తీక పౌర్ణమి

- సముద్ర హారతికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి
- భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదు
- కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం మేజర్ న్యూస్ : కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగినపూడి బీచ్‌లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సముద్ర హారతికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఈనెల 5న కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడుతో కలిసి మంగినపూడి బీచ్‌ను సందర్శించారు. అక్కడ జరుగుతున్న విద్యుత్ దీపాలు, వాచ్ టవర్లు, బారికేడింగు

మిగతా 2లో...

# ఆర్ అండ్ బీ అధికారుల నిర్లక్ష్యం

- నియోజకవర్గంలో ఆర్ఎంపీ రోడ్లో పరిస్థితి అధ్వానం...
- ఈ నియోజకవర్గంలో గుంతలు లేని రోడ్లు ఎప్పుడు అంటూ ప్రజల ఆక్రందన
- ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని ప్రజల వినతి

వివరాలు 2లో



(మొదటిపేజీ తరువాయి)



## తుఫానుకు తట్టుకుని గట్టెక్కిన రైతన్నలు




ఈ విత్తనాన్ని వేసి అత్యధిక వరి సిరులు పండించారు. వడ్లమన్నాడుకు చెందిన శేషం వెంకటేశ్వరరావు అనే రైతు తన పొలంలో 1310రకం విత్తనాన్ని వేసి అత్యంత తక్కువ కాలంలో ఎక్కువ వరిని పండించారు.

**40బస్తాలు పండించాం**

**– శేషం వెంకటేశ్వరరావు, వడ్లమన్నాడు రైతు(గుడ్లవల్లేరు మండలం)**

ఎకరానికి 35నుంచి 40బస్తాల వరి పండించాం. అలా 17ఎకరాల్లో పంట దిగుబడులు వచ్చాయి. 1310వరి రకం సాగు చేస్తే....అధిక దిగుబడులు వచ్చాయి. 145రోజుల్లో పండించాం. అందుకే ఈ విత్తనాన్ని సాగు చేశాం. వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు ఈ విత్తనాన్ని వేయటంతో తుఫానుకు కూడా వరి పైరు నేలకు వాలలేదు.

**తుఫానుకు వరి పడలేదు :**

**– వల్లభనేని బాబూరావు, కౌతవరం రైతు(గుడ్లవల్లేరు మండలం)**

మా పొలంలో కేఎన్ఎమ్ 12368వరి రకం సాగు చేస్తే తుఫానుకు పడలేదు. ఈ విత్తనాన్ని గుడ్లవల్లేరుకు చెందిన నాదెళ్ల వెంకట్రావు నుంచి కొనుగోలు చేశాం. 12ఎకరాల్లో సాగు చేయటం జరిగింది. బీపీటీలో ఇదొక రకంగా చెప్పవచ్చు. వరికోత యంత్రంతో కోయించటంతో ఖర్చులు కూడా ఆదా అయ్యాయి.

## జోగి రమేష్ అరెస్టు అక్రమం



**రెడ్డిగూడెం, నవంబర్ 3, మేజర్ న్యూస్:** మాజీ మంత్రి జోగి రమేష్ ని కల్తీ మద్యం కేసులో అరెస్టు చేయడం వల్ల ప్రభుత్వ పిరికితనం బయటపడిందని, అన్యాయంగా, అక్రమంగా జోగి రమేష్‌ని అరెస్టు చేశారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రెడ్డిగూడెం మండల అధ్యక్షులు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రెడ్డిగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు పైడిమర్ల శ్రీనివాస రెడ్డి ఇంటి ఆవరణలో పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక నాణ్యమైన మద్యం ఇస్తామని చెప్పి రాష్ట్రాన్ని మద్యం మత్తులో దింపి, ప్రజల ఆరోగ్యాన్ని గాలికొదిలేసి టిడిపి పచ్చ బ్యాచ్ తో కల్తీ మద్యం తయారు చేపిస్తూ వేలాది కోట్లు రూపాయలు సంపాదించే పనిలో లోకేష్ ఉన్నాడనీ, దానికి పోలీసులు, ఎక్సైజ్ శాఖ, సిట్ అధికారులు కొందరు అండదండలు ఉన్నాయని ఆరోపించారు. గుట్టు బయట పడటంతో కల్తీ మద్యం నిందితులు జనార్దన్ ను బెదిరించి జోగి రమేష్ పేరు చెప్పించడం సిగ్గుమాలిన చర్య అని దుయ్యబట్టారు. కల్తీమద్యం మూలాలను బయటకు తీసిన వ్యక్తి జోగి రమేష్ అని అందుకే ఆయన పై కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం చర్యలు ప్రజలందరూ చూసి అర్థం చేసుకుంటున్నారని, పచ్చమీడియాలో తప్పుడు కథనాలు వల్లిస్తే నమ్మే స్థితిలో ఈ రాష్ట్ర ప్రజలు లేరని అన్నారు. రాబోయే రోజుల్లో తగిన శాస్తి జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం వైస్ ఎంపీపీ, చాట్ల రాబర్ట్, కుప్పిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షుడు ఉయ్యూరు సత్యనారాయణరెడ్డి, జిల్లా ఐటి వింగ్ జనరల్ సెక్రటరీ గుడిసె ప్రభాకర రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మట్టకొయ్య రాము, యూత్ అధ్యక్షులు గుంటక వంశీ కృష్ణారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రంగాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు బి చెన్నారెడ్డి, రెడ్డిగూడెం ఏడో వార్డు సభ్యులు చాట్ల ఇమ్మానుయేలు, ఎనిమిదో వార్డు సభ్యులు చాట్ల రత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అలసత్వాన్ని సహించను..

(మొదటిపేజీ తరువాయి)

చేకూర్చేవిధంగా ఆర్జీలను పరిష్కరించి ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాల్సిన భాధ్యత అధికారులపై ఉందన్నారు. ఆర్జీదారుడు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు దృష్టిపెట్టి పరిష్కార మార్గం చూపాలన్న కృతనిశ్చయంతో ఉన్నప్పుడే ఆర్జీల పరిష్కారం అవుతాయన్నారు. అధికారులను కలిసేందుకు శ్రమకోర్చి ఎంతో ఆశతో గ్రీవెన్స్ సెల్‌ను ఆశ్రయించేందుకు వస్తున్నారన్నారు. ఆర్జీలు తీసుకునే సమయంలో సంబంధిత అధికారులు తప్పనిసరిగా ఉండాల్సిన అవసరం ఉన్న తరుణంలో కొందరు అధికారులు పైఅధికారుల అనుమతి లేకుండా గ్రీవెన్స్కు గైర్హాజరు కావడం, సమయ పాలన పాటించకపోవడం వంటివి తన దృష్టికి వస్తే సహించేది లేదన్నారు. ఆర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతా ప్రమాణాలతో ఆర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్దేశించిన సమయానికి సమస్యలకు పరిష్కారం చూపాల్సిందేనని.. ఈ విషయంలో ఏ మాత్రం అలసత్వం వహించినా సహించబోనని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. సానుకూలతతో సమస్యలను పరిష్కరించడంపై దృష్టిపెట్టాలన్నారు. స్వీకరించిన ఆర్జీలకు సంబంధించి కిందిస్థాయి అధికారులు, సిబ్బంది నుండి స్పష్టమైన సమాచారం తీసుకుని సమస్యలను పరిష్కరించి అర్జీదారులను సంతృప్తి పరచడమే లక్ష్యంగా అధికారులు పనితీరు ఉండాలన్నారు. ఆర్జీల పరిష్కారంపై తాను ప్రతి రోజు సమీక్ష నిర్వహిస్తానని, ఆర్జీల పరిష్కారంలో సరైన కారణం



లేకుండా జాప్యం చేస్తే, నాణ్యత లేకున్నా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. ఈ కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ ద్వారా ఆర్జీలు ప్రజల నుండి 194 ఆర్జీలను స్వీకరిం చారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, డిఆర్డిఏ పిడి ఏఎన్వి నాంచారావు. గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి. జ్యోతి వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బీ అధికారుల నిర్లక్ష్యం

**పామర్రు మేజర్ న్యూస్ :** ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యమో, ప్రజా ప్రతినిధుల అలసత్వమో గాని నియోజకవర్గ పరిధిలోని ఆర్ అండ్ బి రహదారులు అధ్వానంగా మారి ప్రజలు ప్రయాణించేందుకు ఏ మాత్రం అనువుగా లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్లను గుంతలు లేని రోడ్లుగా మారుస్తున్నామంటూ చేసిన ప్రకటనలు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు నియోజకవర్గాల్లో రోడ్లు అభివృద్ధి పరిచినా పామర్రు నియోజకవర్గంలో మాత్రం ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం కారణంగా రోడ్లకు మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. తూతూ మంత్రంగా కొన్ని రోడ్లను మాత్రమే అప్పట్లో ఆర్ అండ్ బి అధికారులు ప్రతిపాదనలు పంపగా వాటికి మాత్రం నిధులు మంజూరయ్యాయి. దీంతో ఆ రోడ్లకు మరమ్మతులు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. అనంతరం మిగిలిన రోడ్లను పట్టించుకోకపోవడంతో నేటి వరకు ఆ రోడ్లకు ఎటువంటి మోక్షం లభించలేదు. పామర్రు, మొవ్వ, పెదపారుపూడి, పమిడిముక్కల మండలాల్లోని పలు ఆర్ అండ్ బి రోడ్లు శిథిలావస్థకు చేరి నిత్యం ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ విషయంపై ప్రజలు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందని వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు అధికారులకు ఆదేశాలు ఇచ్చామని త్వరలో మరమ్మతులు చేస్తారని చెబుతున్నా ఆర్ అండ్ బి అధికారులలో మాత్రం చలనం ఉండటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలో ఏ నియోజకవర్గంలోనికి వెళ్లినా రోడ్లు బాగున్నాయని కేవలం పామర్రు నియోజకవర్గంలోనే రోడ్లు ఈ విధంగా గుంతలుపడి ప్రయాణానికి అనువుగా లేకుండా పోయాయని పేర్కొంటున్నారు. పామర్రు నియోజకవర్గ పరిధిలో గుడివాడ, ఉయ్యూరు, మచిలీపట్నం లకు చెందిన ఆర్ అండ్ బి శాఖల డీఈలు ఉండటంతో ఆయా రోడ్ల పరిస్థితి పై సమీక్ష చేసేందుకు కూడా ప్రజాప్రతినిధులకు ఇబ్బందికరంగా ఉంది. ఎన్నిసార్లు ఆర్ అండ్ బి అధికారులకు చెప్పినా ప్రయోజనం ఉండటం లేదని ప్రజలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులలో చలనం రావాలని, రోడ్లకు మరమ్మతులు వెంటనే చేపట్టే విధంగా ప్రతిపాదనలు పంపి నిధులు



మంజూరు చేయించాలని ప్రజల కోరుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా కూడా ఈ రోడ్లపై ప్రత్యేక దృష్టి నిలిపి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేయాలని కోరుతున్నారు. పామర్రు మండలంలో ఎంతో ప్రాధాన్యత కలిగిన జమీ గొల్వేపల్లి గ్రామానికి కనీసం బస్సు సౌకర్యం లేకపోగా ఆర్ అండ్ బి రోడ్డు కూడా పూర్తిగా శిథిలం కావడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గుడివాడ – పామర్రు జాతీయ రహదారి నుండి గొల్వేపల్లి గ్రామానికి దాదాపు మూడు కిలోమీటర్ల దూరం ఉంది. ఈ గ్రామానికి వెళ్లాలంటే ద్విచక్ర వాహనాలు లేదా ఆటో లను ఆ గ్రామస్తులు ఆశ్రయించాల్సిందే. ఈ రహదారిలో ప్రయాణం చేయాలంటే తీవ్ర అవస్థలు పడాల్సిందేనని ద్విచక్ర వాహనదారులు పేర్కొంటున్నారు. ఈ రహదారి పూర్తిగా గోతులమయం కావడంతో వర్షాలు పడిన సమయంలో గుంతలు ఎక్కడ ఉన్నాయో తెలియక ప్రమాదాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. పమిడిముక్కల మండలం కృష్ణాపురం నుండి తోట్లవల్లూరు మండలం ఐలూరు వరకు గల కే ఎన్ ఐ ఆర్ అండ్ బి రహదారి కూడా పూర్తి శిథిలావస్థకు చేరి గుంతల మయంగా మారింది. ఈ రహదారిపై కూడా ప్రయాణించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే మండలంలో కూచిపూడి నుండి నారాయణపురం వరకు గల కే ఎన్ ఐ రహదారి, అయ్యంకి నుండి మొవ్వ వరకు గుడివాడ– కె కొత్తపాలెం రోడ్డు పూర్తిగా శిథిలమయ్యాయి. ఈ రహదారిపై ఆర్టీసీ బస్సులు, కార్లు వంటి వాహనాలు నడిపేందుకు సైతం డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి సత్వరం రోడ్లకు శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# 5న కార్తీక పౌర్ణమి

(మొదటిపేజీ తరువాయి)

తదితర ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ కార్తీక పౌర్ణమి రోజు తెల్లవారుజామున సముద్ర హారతి ఇచ్చే వేదిక ఏర్పాట్లు ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా కట్టుదిట్టంగా చేయాలన్నారు. బీచ్ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కూడా చెత్తాచెదారాలు ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వీలైనన్ని చెత్తకుండీలను, పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యం కోసం సంచార మరుగుదొడ్లు ముఖ్యంగా మహిళల కోసం దుస్తులు మార్చుకునే గదులను సజావుగా ఏర్పాటు చేయాలన్నారు. సముద్రం లోపలికి భక్తులు వెళ్లకుండా లో టైడ్, హైటైడ్ బారికేడింగులను గుంజలు పాతి జెండాలు, గట్టి వలలతో ఏర్పాటు చేయాలని తద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. అంతేకాకుండా బారికేడ్ల అవతల 10 పడవలను అందులో ఇద్దరేసి గజ ఈతగాళ్లు, 4 లైఫ్ జాకెట్లు, లైవ్ బాయిస్ సిద్ధంగా అందుబాటులో ఉంచాలన్నారు.అలాగే పెదపట్నం బీచ్ లో కూడా ప్రమాదాల నివారణకు 4 పడవలు, గజఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇరువైపులా మూడేసి చొప్పున మొత్తం 6 వాచ్ టవర్లను, 10 డ్రోన్లను, పబ్లిక్ అడ్రస్ సిస్టంతో సహా ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ అప్ర



మత్తం చేయాల్సి ఉందన్నారు. ఫాల్కన్ వాహనాన్ని విజయవాడ నుండి రప్పించి ఎక్కడ ప్రమాదం జరిగే అవకాశం ఉన్న వెంటనే పసిగట్టి నివారించేం దుకు తగిన చర్యలు తీసుకునే విధంగా పర్యవేక్షించాలన్నారు. చీకట్లోనైనా బాగా కనిపించే విధంగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. సముద్ర హారతి కోసం ట్రాక్టర్ ట్రాలీలు, క్రేన్లను, తాళ్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ ఎస్పీ వెంట ఆర్డిఓ స్వాతి, మత్స్యశాఖ జెడి అయ్యా నాగరాజా, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సోమశేఖర్, డిపిఓ డాక్టర్ జె అరుణ, జిల్లా అగ్నిమాపక అధికారి ఏసురత్నం, జిల్లా పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్, ఆర్టీసీ డిఎం పెద్దిరాజు, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యుగంధర్, విద్యుత్ శాఖ ఈఈ గోవిందరావు, డిఎస్పి సిహెచ్ రాజా, ఎం వి ఐ సుప్రియ, ఎంపీడీవో వెంకటేశం, తహసిల్దార్ నాగభూషణం, మెరైన్ ఎస్సై సుభాష్ చంద్రబోస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ సెంటర్ నిర్మాణానికి ఐదు భాగస్వామ్య కంపెనీలతో ఎంవోయులు




**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి మేరకు ఆంధ్ర రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సౌత్ కొరియాకు చెందిన వరల్డ్ స్మార్ట్ సిటీ ఫోరం ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా ప్రకాశం జిల్లా దొనకొండలో 25 ఎకరాల విస్తీర్ణంలో 480 మిలియన్ డాలర్ల వ్యయంతో చన్ జాంగ్ యున్ చల్లా క్యాన్సర్ సెంటర్‌ను నెలకొల్పనుంది. ఇందులో భాగంగా విజయవాడ గుణదలలోని పార్క్ హయత్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్యాన్సర్ సెంటర్ నిర్మాణానికి ఐదు భాగస్వామ్య కంపెనీలతో ఎంవోయులు చేసుకున్నారు. అనంతరం వరల్డ్ స్మార్ట్ సిటీ ఫోరం అధ్యక్షులు పీటర్ చన్ మాట్లాడుతూ చన్ జాంగ్ యున్ క్యాన్సర్ సెంటర్‌ను చెన్నైలో ప్రారంభించామని అక్కడ వైద్య సేవలు కొనసాగుతున్నాయని తెలిపారు. క్యాన్సర్ సెంటర్ విస్తరణలో భాగంగా మెడిసిన్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రారంభించాలనే ఆలోచనలో ఉన్న సమయంలో చల్లా గ్రూప్ అధినేత చల్లా ప్రసాద్ సూచన మేరకు తాము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తమ సేవలను ప్రారంభించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రకాశం జిల్లా దొనకొండ లో 25 ఎకరాల విస్తీర్ణంలో 480 మిలియన్ డాలర్స్ వ్యయంతో అతిపెద్ద క్యాన్సర్ సెంటర్ను నెలకొల్పనున్నట్లు ఆయన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్యాన్సర్ సెంటర్‌కు సంబంధించిన అనుమతులు ఇచ్చిన అనతి కాలంలోనే నిర్మాణ పనులు ప్రారంభిస్తామని వివరించారు. క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 4000 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించి ఉచిత ఆపరేషన్లు నిర్వహిస్తామని ప్రకటించారు. ఒమెక్సా బయాలజీస్, ఎమ్ ఎ సి ఈ, చల్లా గ్రూప్, ఐ హోల్డింగ్ కంపెనీల భాగస్వామ్యంతో క్యాన్సర్ సెంటర్‌ను నిర్మించనున్నట్లు ప్రకటించారు. క్యాన్సర్ సెంటర్ నిర్మాణం అనంతరం మెడిసిన్ మ్యానుఫ్యాక్చరింగ్, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ , ట్రీట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నిర్మాణం చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏఐ, డేటా సెంటర్స్ ఏర్పాటు చేసేందుకు పలు కంపెనీలు ఎంతో ఆసక్తిగా ఉన్నాయని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఆంధ్ర రాష్ట్రంలో తమ పెట్టుబడులు పెట్టేందుకు ఐదు కంపెనీలు ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

అనంతరం చల్లా గ్రూప్ అధినేత చల్ల ప్రసాద్ మాట్లాడుతూ తాను ప్రకాశం జిల్లా వాసినని, తనకు జన్మనిచ్చిన ప్రాంతంలో సౌత్ కొరియా కు చెందిన వరల్డ్ స్మార్ట్ సిటీ ఫోరం సహకారంతో చన్ జాంగ్ యున్ క్యాన్సర్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాతో పాటు గుంటూరు జిల్లాలోని పేదలకు ఈ క్యాన్సర్ సెంటర్ ఎంతగానో దోహదపడుతుందని ఆయన తెలియజేశారు. ఆంధ్ర రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న నిరంతర శ్రమ ప్రశంసనీయమన్నారు. ఇందులో భాగంగా తాను క్యాన్సర్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. తదనంతరం ఓమెక్సా కంపెనీ ఫౌండర్ డాక్టర్ రాజన్ గార్గ్, ఉపాధ్యక్షుడు సుధీర్ పూర్ మాట్లాడుతూ చన్ జాంగ్ యుంగ్ క్యాన్సర్ సెంటర్లో ఒమెక్సా బయో టెక్నాలజీస్ తరపున క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, క్యాన్సర్ గడ్డల తొలగింపు నిర్వహణ చేస్తామన్నారు. అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఈ క్యాన్సర్ సెంటర్ ను నిర్మిస్తున్నారని, పేద ప్రజలకు ఈ క్యాన్సర్ సెంటర్ ఎంతగానో దోహదపడుతుందని వారు వివరించారు. విలేకరుల సమావేశంలో కన్సోల్ పార్ట్నర్ ఇన్ ఇండియా కంపెనీ ప్రతినిధి గ్యారీ చోప్రా, ఎమ్ ఎ సి ఈ ప్రతినిధి జోసెఫ్ మత్యు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు అండగా మేమున్నాం...




**పెదన, మేజర్ న్యూస్ :** పెయింటింగ్ పని చేసుకుంటూ ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుండి పడి కాలు విరిగి పోవడంతో నిస్సహాయ స్థితిలో ఉన్న బొడ్డు అశోక్ ఆకులు మన్నాడు శివారు గ్రామ హరిజనవాడ నివాసితుడు బొడ్డు అశోకు దీనస్థితిని మేమున్నాం ఫౌండేషన్ దృష్టికి తీసుకురాక అతనికి కొంత నగదును నిత్యవసర సరుకులను ఉచితంగా అందించామని ఆ ఫౌండేషన్ చైర్మన్ వేయదం శ్రీనివాసరావు తెలిపారు. ఏ మేరకు అశోక్ ఇంటి వద్దకు వెళ్లి తన సభ్యులతో కలిసి అందించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అన్నారు. ఈ సందర్భంగా వేలం శ్రీను మాట్లాడుతూ బాధితునికి 3 వేల 500. నగదును 25 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు అందించమన్నారు.ఈ కార్యక్రమానికి కొలుకుల శ్యామ సుందరరావు, పాస్టర్ రమేష్,కుర్మా శివానందరావు, నల్ల సాయిబాబు, వినాయక రావు, వుమ్మిటి లింగేశ్వరరావు, నాగరాజు తదితరులు ఉన్నారు.

## నేడు గుడ్లవల్లేరులో జిల్లా స్థాయి యువజనోత్సవాలు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ స్టెప్ – క్రిష్ణ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లాశాఖ చైర్మన్, జిల్లా కలెక్టర్ డికె బాలాజీ నేతృత్వంలో కృష్ణాజిల్లా స్థాయి యువజనోత్సవములు – 2025ను గుడ్లవల్లేరులో నిర్వహించనున్నారు. నవంబరు 4వతేదీ మంగళవారం ఉదయం 10గంటలకు గుడ్లవల్లేరులోని ఏఎఎన్ఎమ్, వివిఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల వేదికగా జరిగే జిల్లా యువజన ఉత్సవాల్లో కల్చరల్ ట్రాక్ విభాగంలో ఫోక్ డాన్స్ (గ్రూపు), ఫోక్ సాంగ్(గ్రూపు), స్టోరీ రైటింగ్ (హిందీ, ఇంగ్లీష్, తెలుగు), పొయిట్రీ (హిందీ, ఇంగ్లీష్, తెలుగు), పెయింటింగ్, డిక్లమేషన్ (హిందీ, ఇంగ్లీష్), ఇన్నోవేషన్ ట్రాక్ విభాగంలో సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు, జిల్లాలోని యువతీ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని యువజనోత్సవాలను జయప్రదం చేయాలని స్టెప్-క్రిష్ణ, కృష్ణా జిల్లా యువజన సంక్షేమాధికారి, ముఖ్య కార్యనిర్వహణాధికారి యు. శ్రీనివాసరావు తెలిపారు.

## శ్రీ గంగానమ్మ దేవస్థాన శిఖర ప్రతిష్ఠ



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** దశాబ్దాల చరిత్ర కలిగిన గుడ్లవల్లేరు శ్రీ గంగానమ్మ దేవస్థాన శిఖర ప్రతిష్ట సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ గంగానమ్మ తల్లి, పోతురాజు స్వామి వార్ల విగ్రహ ప్రతిష్టను వేద మంత్రోచ్ఛరణ నడుమ నిర్వహించారు. భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి బోనాల్ని అమ్మవారికి సమర్పించారు. అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కొసరాజు బాపయ్యచౌదరి, నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు, కార్యదర్శి ఈడ్పుగంటి ఉమా తదితరులు పాల్గొన్నారు.

## భక్తి ప్రపత్తులతో కార్తీక పూజలు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ నవంబరు 03 :** గుడ్లవల్లేరు మండలంలోని శివాలయాలు కార్తీక సోమవారం సందర్భంగా భక్తులతో పూజల్ని నిర్వహించాయి. వేకువజాము నుంచే భక్తులు స్వామివార్లను దర్శించుకునేందుకు శివాలయాల్లో బారులు తీరారు. గుడ్లవల్లేరు సిద్దేశ్వరాలయం, నగరేశ్వరాలయం, విన్నకోట భోగేశ్వరాలయం, కౌతవరం గౌతమేశ్వరాలయాల్లో స్వామివార్లకు వేద మంత్రోచ్ఛరణ నడుమ అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు నిర్వహించారు. భక్తిప్రపత్తులతో భక్తులు కార్తీక దీపాలను వెలిగించారు. భక్తులు స్వామివార్లను దర్శించుకుని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు.

## జనసేన నాయకుడు కొక్కిలిగడ్డ రమేష్ ఆకస్మిక మృతి

**నాగాయలంక నవంబర్ 3 మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం ఎదురుమొండి గ్రామ పరిధిలో మెగా ఫ్యామిలీ వీర వీదేయుడు ఎదురుమొండి దివులలో మొట్టమొదటిగా జనసేన పార్టీ జెండాను భుజాన్ని ఎత్తుకొని జనసేన పార్టీ జెండాను రెప రెప లాడించిన జనసైనికుడు అగ్నికుల క్షత్రియ నాయకుడు కోకిలగడ్డ రమేష్ శివైక్యం చెందిన విషయం తెలుసుకొని మన అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ద ప్రసాద్ సూచనలతో ఎదురు మొండి గ్రామానికి వెళ్లి జనసైనికుడు రమేష్కు శ్రద్ధాంజలి ఘటించి జనసేన పార్టీ జెండాను అతని పార్థీవ దేహంపై ఉంచి కుటుంబ సభ్యులకు ఓదార్చి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కృష్ణా జిల్లా జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార విభాగ కార్యదర్శి లంకె యుగంధర్‌రావు స్థానిక జనసేన పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, స్థానిక జనసేన పార్టీ నాయకులు, పార్టీ అభిమానులు పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు.

## హెరిటేజ్ పనీర్ 10 గ్రాముల బంగారం




**అమరావతి, మేజర్ న్యూస్ :** హెరిటేజ్ పనీర్ వినియోగం, వంటకాలపై నిర్వహించే పోటీల్లో పాల్గొని 10 గ్రాముల బంగారం పొందొచ్చని హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ మార్కెటింగ్ విపి పునీత్ కుసుంబియా తెలిపారు. దీనిపై సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆరోగ్యకరమైన పోషకాహారం పనీరు ప్రతిరోజూ వంటకాల్లో భాగస్వామ్యం చేయాలనేదే తమ ఉద్దేశమని పేర్కొన్నారు. దీనికోసం అమ్మచేతి వంట పేరుతో ప్రాచుర్యం పొందిన ప్రముఖ ఇన్ఫ్లుయెన్సర్ భార్గవితో హెరిటేజ్ భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుందన్నారు. 'ఎవ్రీడే యమ్మీ విత్ పనీర్' పేరుతో ప్రచారాన్ని ప్రారంభించిందన్నారు. 2025 డిసెంబరు వరకూ రాష్ట్రంలోని ముఖ్య పట్టణాలతోపాటు బెంగళూరు, హైదరాబాద్లోనూ ప్రత్యేక వంట కార్యక్రమాలు నిర్వహించనుంది. ఈ పోటీల్లో పాల్గొనేవారు వారి ఎంట్రీలను డిసెంబరు వరకూ పంపించొచ్చని తెలిపారు. హైదరాబాద్లో పోటీ ఉంటుందని, గెలుపొందిన వారు 10 గ్రాముల బంగారు కాయిన్ పొందొచ్చని వివరించారు. ప్రతి నగరం నుంచి విజేతలను ఎంపిక చేస్తారని, వారికి ఎయిర్ ఫ్రయర్లు, కిచెన్ పాత్రల సెట్లు లభిస్తాయని తెలిపారు. డెయిరీ పరిశ్రమను ప్రోత్సహించాలనే ఆలోచన కూడా ఇందులో భాగమన్నారు.

## ప్రముఖ వైద్యులు డాక్టర్ మాధవ సాయి మృతి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** పాగోలు గ్రామానికి చెందిన ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ చిరుమామిళ్ల మాధవ సాయి (84) మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యం తో ఉన్న ఆయన విజయవాడలో కుమారుడి నివాసంలో తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. గుంటూరు గవర్నమెంట్ హాస్పటల్లో హెచ్ఓడిగా సేవలందించిన మాధవ సాయి ఉద్యోగ విరమణ అనంతరం పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో సూపరింటెంట్ గా సేవలందించారు. పాగోలు గ్రామానికి చెందిన డాక్టర్ మాధవ సాయి పుట్టిన ఊరిపై మమకారంతో ప్రతి నెల గ్రామంలో ఉచిత వైద్య సేవలను అందించేవారు. ఆయన భౌతికకాయాన్ని స్వగ్రామమైన పాగోలు గ్రామానికి తీసుకునిరాగా స్వచ్ఛ సుందర చల్లపల్లి రథసారథి డాక్టర్ డి ఆర్ కే ప్రసాద్, వివేకానంద డిగ్రీ కాలేజీ డైరెక్టర్ యార్లగడ్డ శివప్రసాద్, మేకా కమలాకర రావు (పెద్దబ్బాయి ), ఎంపీటీసీ సభ్యులు మేకా బంగారు బాబు, రిటైర్డ్ వీఆర్ఓ కంఠంనేని శేషగిరిరావు, గ్రామ ప్రముఖులు కోగంటి వెంకటేశ్వరరావు, కంఠం నేని రంగారావు, మేకా శ్రీనివాసరావు, నాదెళ్ల యోగ వెంకటేశ్వరరావు, కంఠంనేని కృష్ణ సందర్శించి నివాళులర్పించారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి రథసారధి డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్ మహాప్రస్థానం వాహనాన్ని నడిపి అంతిమ వీడ్కోలు పలికారు. వ్యవసాయ క్షేత్రంలో దహన సంస్కారాలు నిర్వహించారు.

## ఇక టాక్స్ చెల్లించటం సులభతరం : కలెక్టర్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీకి సంబంధించి పన్నులు ఆన్లైన్ ద్వారా చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సులభతరం చేసిందని, ఈ వెసులుబాటును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ పర్హిన్ జాహిద్ లతో కలిసి స్వర్ణ పంచాయితీ నిమిషాల్లో పన్నులు చెల్లించండి పేరుతో రూపొందించిన గోడపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సోమవారం నుండి ఆన్లైన్ పద్ధతిలో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి చెల్లించే నూతన విధానం ప్రారంభించిందన్నారు. ఈ పద్ధతిలో సులభంగా పంచాయతీ పన్నులన్నీ చెల్లించవచ్చన్నారు. ప్రతి పంచాయతీ కార్యాలయము సచివాలయం ప్రభుత్వ కార్యాలయాల్లో గోడపత్రాలను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని పన్నులను చెల్లించాలని జిల్లా కలెక్టర్ కోరారు. దీంతో ప్రజలకు ఇంకా మెరుగైన పౌర సేవలు అందించే అవకాశం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ డాక్టర్ జె అరుణ, మచిలీపట్నం ఆర్డిఓ స్వాతి, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, సీఐ శ్రీను పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఇబ్రహీంపట్నంలో గంగానమ్మ గుడి ప్రతిష్ట





**జి.కొండూరు మేజర్ న్యూస్ :** సంవత్సరాల తరబడి అధికారుల చుట్టూ కాల యాపన చేసి విసిగిపోయిన పరిసర ప్రాంత ప్రజలకు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నా స్థానికులు గంగానమ్మ గుడి ప్రతిష్ట దయవల్ల ఈ రోడ్డు బాగు పడింది. ఇరువైపులావాహనాల పార్కింగ్ తో దారిన పోయే బాటసారులు మలవిసర్జన చేయడం వల్ల పరిసర ప్రాంతాల్లో అసభ్యకరమైన దుర్వాసనల తో బెంబేలెత్తిపోయిన ప్రజలకు వాటర్ స్లో నివసించే ప్రజలకు అక్కడి స్థానిక ప్రజలు గంగానమ్మ గుడి ఆలయ కమిటీ వారికి పరిసర ప్రాంత ప్రజలు ధన్యవాదాలు తెలియపరిచారు. మీ దయవల్ల రోడ్డు బాగుపడింది అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా లంక లితీష్ జన్మదిన వేడుకలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ కార్యాలయంలో, మైలవరం లోని పలు కూడలిలో తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకీ నిరంతర శ్రామికుడు, మైలవరం ప్రాంత ప్రజలు ఆపదలో వున్నవారికి అండదండలుగా వుంటూ, ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న, తెలుగు యువత అధ్యక్షులు లంక లితిష్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ భారీ కేక్ కటింగ్ లు నిర్వహించారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు,నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దివిసీమ ఆధ్యాత్మిక పర్యటన సఫలమైంది



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమ ఆధ్యాత్మిక పర్యటన సఫలమైందని ప్రముఖ ప్రవచనకర్త, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. సోమవారం మధ్యాహ్నం ఆయన అవనిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్వగృహానికి విచ్చేశారు. దివిసీమలోని పురాతన పుణ్యక్షేత్రాలను సందర్శించి, ఆయా క్షేత్రాల ప్రాశస్త్యం పెంచారని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఆయనకు ధన్యవాదములు తెలిపారు. తమ ఆధ్యాత్మిక పర్యటనకు సంపూర్ణ సహకారం అందించి, వెంట ఉండి తమ పర్యటన సులభతరం చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాదుకు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్‌కు చాగంటి వారు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కుటుంబ సమేతంగా వారి ఆశీస్సులు అందుకుని ఘనంగా సత్కరించారు. దేశ భాషలందు తెలుగు లెస్స పుస్తకం బహుకరించారు.

# తెలుగు విశ్వవిద్యాలయాన్ని ప్రపంచ వ్యాప్తికి కృషి చేస్తా

## ఆచార్య మునిరత్నం నాయుడు



**మొవ్వ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని (రాజమహేంద్రవరం) నాకున్న అనుభవంతో ప్రపంచవ్యాప్తికి కృషి సలుపుతానని విశ్వవిద్యాలయం ఇన్చార్జి ఉపాధ్యక్షులు ఆచార్య డి మునిరత్నం నాయుడు పేర్కొన్నారు. గత నెల 23వ తారీఖున విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టిన మునిరత్నం నాయుడు తొలిసారిగా సోమవారం కృష్ణా జిల్లాలోని కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య పీఠానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు వేద పండితుల మంత్రోచ్చరణలనడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అలాగే తెలుగు తల్లి విగ్రహానికి, శ్రీ సిద్ధేంద్ర యోగి విగ్రహానికి రాజగోపాల స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం సభా మందిరంలో విలేకరులతో మాట్లాడుతూ 2025 -26 విద్యా సంవత్సరానికి కూచిపూడి నాట్య కళాపీఠంలో గతంలో మాదిరిగానే తరగతుల నిర్వహణకు ఇచ్చిన నోటిఫికేషన్‌కు స్పందన పెరిగి దరఖాస్తులు దాఖలు చేసుకుంటున్నారని వివరించారు. గతంలో ఎంపిఏ కోర్సుకి రూ.12 వేల రుసుముకాగా దానిని విద్యార్థుల సౌలభ్యం కోసం ఐదువేల రూపాయలకే పరిమితం చేసినట్లు ప్రకటించారు. 2006, 2009 సంవత్సరంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్యో త్వరలో నిర్వహించడానికి తగు చర్యలు చేపడుతున్నట్లు ప్రకటించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగు విశ్వవిద్యాలయంలో 15 సం.ల పాటు మండల వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు అకాడమీ సంచాలకులుగా పనిచేసిన అనుభవంతో నాట్యాన్ని, సంగీతాన్ని, తెలుగు భాషను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి తలుపుతానన్నారు. అప్పట్లో అమెరికాలోని సిలికానాంధ్ర- మనబడి సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందంతో నాట్యం, సంగీతం కోర్సులను ప్రారంభించగా 2017- 2018 లోనే 2000 మంది విద్యార్థులతో కొనసాగినట్లు చెప్పారు. తెలుగులో 1.20 లక్షల మంది దాటారని పేర్కొంటూ అమెరికా ప్రభుత్వం తెలుగు భాషను మూడవ అధికార భాషగా ప్రకటించినట్లు స్పష్టం చేశారు. అలాగే నాలుగు రాష్ట్రాలలో ఈ కోర్సులకు మన సిలబస్ తో తరగతులు నిర్వహిస్తున్నట్లు విద్యాలయాలలో తెలుగువారే అధ్యాపకులుగా కొనసాగుతున్న విషయాన్ని ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కూచిపూడి, శ్రీశైలం, రాజమహేంద్రవరంపీఠాలలో కోర్సుల నిర్వహణతో తిరిగి పూర్వవైభవాన్ని తీసుకురావడానికి అధికారులు సిబ్బంది సహకారంతో కృషి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈయనతో పాటు ఓ ఎస్ డి ఆచార్య వి నిరీక్షణ బాబు, ప్రధానా చార్యులు (పూర్తి అదనపు బాధ్యతలు) డాక్టర్ ఎం శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింత రవి బాలకృష్ణ పాల్గొన్నారు. అనంతరం కళాపేట సిబ్బందితో సమావేశం నిర్వహించి భవిష్యత్తు ప్రణాళిక పై చర్చించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, టీచింగ్ అసిస్టెంట్స్ డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని (సంగీతం), పసుమర్తి హరినాథ శాస్త్రి (మృదంగం), సీనియర్ అసిస్టెంట్ ఎన్ వెంకటేశ్వరరావు, గ్రంథాలయ పాలకుడు వై.వి. ఫణికుమార్ విశ్రాంత పరిపాలన అధికారి పి. పార్థసారథి, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డుగ్రహీత నాట్యాచార్య పసుమర్తి రత్తయ్య శర్మ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ పాలకమండలి సభ్యులు ఆయనతో సమావేశం నిర్వహించారు.

# అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** ప్రజల నుండి అందే మీ కోసం అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ పర్వీన్ జాహిద్, కె.ఆర్. ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, ఆర్డీవో స్వాతి, సిఐ శ్రీనులతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.జిల్లా కలెక్టర్ ప్రజల సమస్యలను ఎంతో ఓపిగ్గా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించుకొని వాటిని సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన మేరకు కోడూరు మండలం పాలకాయ తిప్ప అవుట్ ఫాల్ స్లుయిజ్ నిర్మాణానికి సంబంధించి 39 కోట్ల రూపాయలతో రూపొందించిన ప్రతిపాదనలపై తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. గూడూరు మండలం కప్పలదొడ్డిలో మంచినీటి కొరత నివారణకు ఉపరితల జలాశయం నిర్మించాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ కి సూచించగా, అందుకోసం 95 లక్షలు రూపాయల మేరకు అంచనాలు రూపొందించామని బదులిచ్చారు. కంకటావ గ్రామపంచాయతీ పరిధిలో పడిపోయిన వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పగా ఇందుకోసం 10 లక్షల రూపాయల ఎంపీ లాడ్స్ నిధులు మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని జలవనరుల శాఖ డిఈ ఈ నారాయణరావు తెలిపారు. నాగవరంలో మంచినీటి పైపులైను ఏర్పాటు పనులు ఎంతవరకు వచ్చాయని జిల్లా కలెక్టర్ ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ నీ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి హరిహరనాథ్, జ జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సోమశేఖర్, డిపిఓ డాక్టర్ జే అరుణ, రహదారులు భవనాలు శాఖ ఈఈ లోకేష్, డి.ఎస్.ఓ మోహన్ బాబు, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి పోతురాజు,జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, మత్స్యశాఖ జేడీ అయ్యా నాగరాజా, విద్యుత్ శాఖ ఎస్ ఈ సత్యానందం, ఐసిడిఎస్ పిడిఎంఎన్ రాణి, డిటి డబ్ల్యూ ఓ ఫణి ధూర్జటి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** మండలంలోని వేరువేరు గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని దోసపాడు గ్రామానికి చెందిన మన్యం కిషోర్ కు 37,500 రూపాయలు, అలాగే అప్పికట్ల గ్రామంలో సాయల శేషమ్మ కు 30,028 రూపాయలు వంతున ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరు కాగా వాటిని ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, మాజీ జెడ్పిటిసి సభ్యులు చిలక ఆంజనేయులు, మాజీ సర్పంచ్ లు సబ్బా శివకుమార్, నాగదీష్, సునీత, గోగం రామారావు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాలకు పోటెత్తిన భక్తులు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** కార్తీకమాసం రెండవ సోమవారం కావటంతో భక్తులు శివాలయాలకు పోటెత్తారు. నడకుదురులోని మహిమాన్విత శైవక్షేత్రం శ్రీపృధ్వీశ్వర స్వామి ఆలయానికి పరిసర గ్రామాల నుంచీ భక్తులు పెద్దఎత్తున తరలి వెళ్లి స్వామివారికి అభిషేకాలు చేయించుకుని దీపారాధనలు చేశారు. చల్లపల్లిలోని శ్రీఅన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వరస్వామి వారి దేవాలయానికి భక్తులు బారులుతీరారు. ఉదయం, సాయంత్రం ఆలయ ఆవరణలో దీపారాధనలు చేశారు. లక్ష్మీపురంలోని శ్రీదుర్గాపార్వతీ సమేత సోమేశ్వరస్వామి వారి ఆలయంలో స్వామివారికి అభిషేకాలు చేసి విశేష అలం కరణలు చేశారు. అర్ధనారీశ్వర రూపంలో విభూధి, కుంకుమలతో చేసిన ప్రత్యేక అలంకరణ ఎంతగానో ఆకట్టుకుంది. యాలుకల దండను వేసి సోమేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

# కార్తీక సోమవారం భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పవిత్రమైన కార్తీక మాసంలో సోమవారం దివిసీమలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజామునే భక్తులు స్నానం చేసి, దీపారాధనలతో శివాలయాలను సందర్శించారు. "కార్తీక సోమవారం" సందర్భంగా శివాలయాలు, ఆంజనేయ స్వామి ఆలయాలు భక్తుల రద్దీతో కిక్కిరిశాయి. అవనిగడ్డలోని ప్రాచీన శివాలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీ రాజరాజేశ్వరి సమేత రాజశేఖర్ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, రుద్రాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు దీపాలతో ఆవరణాలను ప్రకాశవంతం చేస్తూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. పంచామృత అభిషేకం, లింగార్చన, బిల్వదళ పూజలు నిర్వహించారు. శివాలయం తో పాటు చెంతనే ఉన్న గీతా మందిరం, శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయాలను భక్తులు భక్తి పూర్వకంగా దర్శించుకున్నారు. మండల పరిధిలో వేకనూరు, మోదుమూడి అశ్వరావు పాలెం పులిగడ్డ గ్రామానికి శివాలయం వద్ద భక్తులు తెల్లవారుజాము నుంచే బారులు తీరి నిలిచారు. కార్తీక మాసం మొత్తం శివారాధన, దీపదానం, హరిదాస సత్సంగాలు, భజనలు కొనసాగుతాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. సోమవారమంటే శివుని ప్రీతి దినమని, ఈ రోజున ఉపవాసం, దీపారాధన, దానం చేయడం శ్రేయస్కరమని పండితులు సూచించారు. భక్తులు కుటుంబ సమేతంగా ఆలయాలను సందర్శిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆస్వాదించారు.కార్తీక సోమవారం భక్తులు కృష్ణా నదిలో పుణ్య స్నానాలు ఆచరించి ఆలయాల వద్ద దీపారాధనలు చేశారు. ఆలయాల వద్ద ఉసిరి చెట్టుకు పూజలు చేసి దీపాలు వెలిగించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ వాసు, ఆలయాల కమిటీల వారు పర్యవేక్షించారు.



## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ కారణంగా పల్లపు ప్రాంతాలలో తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ కోరారు. సోమవారం మండల పరిధిలో పులిగడ్డ గ్రామపంచాయతీలో పాతకోట, రేగులంక, పల్లిపాలెం ప్రాంతాలను పరిశీలించిన సర్పంచ్ వర్షపు నీరు నిలవన్న ప్రాంతాలలో పంచాయతీ సిబ్బందితో బ్లీచింగ్ చల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గౌడపాలెం, ఒకటి, రెండు వార్డుల్లో మురుగునీటిని తొలగించి బ్లీచింగ్ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ వాదులు కూటమి పార్టీ కళ్ళు తెరిపించారు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** విజయవాడలోని 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ శిల్పం, స్మృతివనాన్ని నేటి ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడంతో ఇటీవల పలు దళిత సంఘాలు ఆ ప్రాంతాన్ని పరిశీలించి ప్రభుత్వం పై మండి పడ్డాయని గోవర్ధన్ సోమవారం ఒక ప్రకటన తెలిపారు. రాజ్యాంగ నిర్మాత విగ్రహ ప్రాంగణంలో వ్యర్థాలు పేరుకు పోవడంతో దళిత సంఘాలు తీవ్ర అసహనానికి గురవుతూ, లక్షల మందితో చలో అంబేద్కర్ స్మృతివనం పిలుపునిస్తామని ప్రకటనలు చేయడం జరిగిందన్నారు. సంవత్సరానికి పైగా పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించకుండా వారిని తొలగించేందుకు ప్రభుత్వం కుట్ర చేసిందని వారిని విధుల్లోకి తీసుకుని జీతాలు చెల్లించాలని వారి ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతను ఈ విధంగా అవమానిస్తే ప్రభుత్వానికి తగిన విధంగా బుద్ది చెబుతామని హెచ్చరించారని ప్రభుత్వం వెంటనే అక్కడి పారిశుద్ధ్య



కార్మికుల సమస్యలపై మాట్లాడి స్మృతి వనంలో పారిశుధ్యం పై దృష్టి సారించిందని గోవర్ధన్ తెలిపారు. ఇకపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ శిల్పం ప్రాంగణాన్ని అత్యంత సుందరంగా ఉంచాలని అలా చేస్తే రాష్ట్రానికి గొప్ప గుర్తింపు వస్తుందని ప్రజల నుంచి ప్రభుత్వానికి ఆదరణ పెరుగుతుందని అన్నారు.

# ఎయిడ్స్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కమిటీ సమావేశం జరిగింది. తన ఛాంబర్ లో ఆయన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కేవీ రామ కృష్ణయ్యతో కలిసి జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను కమిటీ సభ్యులతో చర్చించారు. వైద్య పరీక్షల కోసం ఏఆర్టీ సెంటర్లకు వచ్చే ప్రజలకు అందుబాటులో ఉన్న లేబరేటరీలు, చికిత్స, కౌన్సిలింగ్ సెంటర్లు, ఇతర సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన వారు యాంటీరెట్రోవైరల్ థెరపీ (ఏఆర్టీ) చికిత్స క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని, ఇతరులకు వైరస్ వ్యాప్తి చెందకుండా నిరోధించవచ్చని తెలిపారు. ఈ చికిత్స రక్తంలో వైరస్ స్థాయిని తగ్గిస్తుందని, రోగనిరోధక శక్తిని కాపాడటంతో పాటు వైరస్ వ్యాప్తి చెందకుండా నిరోధిస్తుందన్నారు. బాధితులు క్రమం తప్పకుండా ఏఆర్టీ మందులు వాడే విధంగా సంబంధిత వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వ్యాధి సంక్రమణపై పట్టణ, గ్రామీణ ప్రాంతాలతో పాటు కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మచిలీపట్నంలో ఏఆర్టి సెంటర్ ఆధునీకరించారని, అయితే గుడివాడలోని ఏఆర్టి సెంటర్ కు సరియైన భవనం లేదని, ఇతర సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ను కోరగా, అందుకు సిఎస్ఆర్ నిధులు మంజూరు చేస్తామన్నారు.కమిటీలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ డిఎల్ఎస్ఎ పాత్రను వివరిస్తూ, హెచ్ఐవి బాధితులుగా మారిన వారి కుటుంబాలలో తలెత్తే సమస్యలు కారణంగా అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తూ బాధితులకు అండగా ఉంటుందని కలెక్టర్కు వివరించారు. ప్రస్తుతం జిల్లాలో 7,085 హెచ్ఐవి బాధితులు ఏఆర్టి సెంటర్ ద్వారా చికిత్స పొందుతున్నట్లు వైద్యాధికారులు తెలిపారు.

ఈ సమావేశంలో ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కామేశ్వర ప్రసాద్, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, డిసిహెచ్ఎస్ డాక్టర్ శేషు, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ ఏ వెంకట్రావు, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ ఎల్ మధుసూదన్ రావు, క్లినికల్ సర్వీస్ ఆఫీసర్ సాక్షి గోపాలరావు, క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ రవికుమార్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, కమ్యూనిటీ ఛాంపియన్స్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామమందిరం పునఃనిర్మాణ శంకుస్థాపనలో ఎమ్మెల్యే



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సోమవరప్పాడు గ్రామంలో శ్రీరామ మందిరం పునఃనిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. గతంలో ఉన్న రామ మందిరం శిథిలావస్థకు చేరడంతో గ్రామస్తులు నిధులు సమీకరించి నూతన మందిర నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా పాల్గొని మాట్లాడుతూ గ్రామస్తులు సమిష్టిగా శ్రీరామ మందిరం నిర్మాణానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. అలాగే గ్రామాల అభివృద్ధిలో కూడా అందరూ కలిసికట్టుగా ఉండి అభివృద్ధి పనులను చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ తర్వాత మన దేశం టెక్నాలజీ ముందుంది

**పంతం వెంకట గజేంద్రరావు**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సోమవారం మచిలీపట్నం మండలం శ్రీనివాస నగర్‌లో బిజెపి మండల అధ్యక్షులు కంచర్లపల్లి వెంకట రామారావు ఆధ్వర్యంలో మండల సమావేశం జరిగింది. అనంతరం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ప్రతి ఇంటికి వెళ్లి ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంట స్వదేశీ అనే స్టిక్కర్స్ ను,, సంతకాలు సేకరణ మొదలు పెట్టారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు, మండల ఇంచార్జ్ పంతం వెంకట గజేంద్రరావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ తర్వాత మన దేశం టెక్నాలజీ ముందుందని, మనమందరం ప్రతి ఇంట స్వదేశీ కరపత్రాలను గోడ స్టిక్కర్లను, ప్రతి ఇంటికి పంచి వారికి స్వదేశీ వస్తువుల గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మహిళా మోర్చా నాయకురాలు నల్లగోపుల అమ్మాజీ, జిల్లా నాయకులు వేములపల్లి వెంకటరమణ, బొమ్మిడి నారాయణస్వామి, గొర్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే



**పెదపారుపూడి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పాములపాడు గ్రామంలో సోమవారం జరిగిన శ్రీ శ్రీ శ్రీ కార్యశిద్ధి అభయాంజనేయ స్వామి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పామర్రు శాసనస భ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన యాకమూరు రామబ్రహ్మం, యాకమూరు రాము ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు గ్రామస్తుల సహకారంతో నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే కుమార్ రాజా కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శోభన్ బాబు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోటార్ సైకిళ్ళు దొంగలు అరెస్ట్



**మొవ్వ మేజర్ న్యూస్ :** మోటార్ సైకిళ్ళు చోరీకి పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి మొవ్వ కోర్టులో ఆధారపడినట్లు హాజరు పరిచినట్లు కూచిపూడి ఎస్సైకె. ఎన్. విశ్వనాథ్ తెలిపారు. కూచిపూడి పోలీసులు అందించిన వివరాల మేరకు కోసూరు గ్రామంలో వంకాయల వరబాబుకు చెందిన పల్సర్ బైక్ గత నెల 24వ తేదీన చోరీకి గురయింది. దీంతో వరబాబు కూచిపూడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారించిన కూచిపూడి పోలీసులు పెదపూడి రత్నగిరి, డొక్కు సుధాకర్, బొర్రా సాయిబాబాలను మొవ్వ విద్యుత్ సబ్స్టేషన్ వద్ద అరెస్ట్ చేసి వీరి వద్ద నుంచి మూడు మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకుని మొవ్వ కోర్టులో హాజరుపరచినట్లు ఎస్ ఐ కే.ఎన్. విశ్వనాథ్ తెలిపారు.

## కూచిపూడిలో చాగంటికి స్వాగత నీరాజనాలు



**మొవ్వ మేజర్ న్యూస్ :** ప్రముఖ ఆధ్యాత్మిక చక్రవర్తి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావుకు నాట్య క్షేత్రమైన కూచిపూడిలో ఘన స్వాగతం లభించింది. ఒకవైపు కోలాట భజనలు, మరొకవైపు పూర్ణకుంభంతో వేదపండితుల ఆశీర్వచనాలు, ఇంకొక వైపు మంగళ వాయిద్యాలు నడుమ శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు సోమవారం సాయంత్రం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు దేవాలయం లోని శంకరాచార్యులు ఉపదేవాలయం లో, శ్రీ రామలింగేశ్వర స్వామి సన్నిధిలో, శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సన్నిధిలో అర్చకులు విశేష పూజలు చేయగా, వేద పండితులు ఆశీర్వచ నాలు అందజేశారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులు నూతన వస్త్రాలతో సత్కరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల ప్రారంభంగా పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాతో కలిసి చాగంటి కోటేశ్వ రరావు జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి మునిరత్నం నాయుడు, గ్రామ సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి, ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, ఎంపీడీవో డి. సుహాసిని, దేవాలయ పాలక కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాగంటి శిశు బృందంలో వైలెన్ విద్వాసుడు నిర్వహించిన కచేరి అలరించింది.

## అవనిగడ్డలో ఘనంగా వంగవీటి రాధ జన్మదిన వేడుకలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** స్వర్గీయ వంగవీటి మోహన రంగా తనయుడు మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమీపంలోని వంగవీటి రంగ విగ్రహం వద్ద రాధా రంగా మిత్రమండలి దివి యూనిట్, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో రాధా పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి పుల్లగోరు రాజేంద్రరావు, కృష్ణ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పిఎసి ఎస్ చైర్మన్ యలవర్తి చిన్న, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు,జనసేన సీనియర్ నాయకులు బచ్చు వెంకటనాథ్,గుడివాక శివరావు, చెన్నగిరి సత్యనారాయణ,మండలి వెంకటేశ్వరావు వైస్ ప్రెసిడెంట్ అన్నపరెడ్డి రామదాసు లక్ష్మీనారాయణ,బడే సుబ్బారావు, సామర్ల శ్రీను, లుక్కా పిచ్చయ్య, శ్రీనివాసరావు, మాణిక్యాల రావు, కురకుల ప్రసాద్,మండలి శివప్రసాద్, మొఘల్ మురాద్ బేగ్, బషీర్, సిద్ధబతుని హరినాథ్ బాబు,గుడివాక పద్మయే, గుగ్గిలం శ్యామ్ కుమార్, అడపా వెంకటేశ్వరరావు,మల్లిశెట్టి సత్యనారాయణ,దేగల రాఘవ,నారేపాలెం శ్రీరామకృష్ణ, బచ్చు శ్రీనివాసరావు రాజులపాటి తాండవ కృష్ణ, బచ్చు శ్రీహరి, మండలి శేషు, దామెర్ల రమేష్, చెన్ను బాబురావు, సాయి భార్గవ్ తదితరులు వంగవీటి మోహన రంగా అభిమానులు, రాధా రంగా మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఇప్పటికే ఎన్‌హెచ్ఏఐకు 1,548 ఎకరాల 3ఏ ప్రతిపాదనలు



**ఎన్‌టీఆర్ జిల్లా, నవంబర్ 03, మేజర్ న్యూస్ :** నవ్య రాజధాని అమరావతికి కీలకమైన ఓఆర్ఆర్ భూసేకరణకు సంబంధించి ప్రతిపాదనల రూపకల్పన, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ)కు సమర్పించే ప్రక్రియ దాదాపు పూర్తయిందని.. మొత్తం 3,312 ఎకరాల 16 సెంట్లకు గాను 1,548.37 ఎకరాలకు ఇప్పటికే 3ఏ ప్రతిపాదనలను పంపించినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మిగిలిన దాదాపు 1,763 ఎకరాలకు సంబంధించిన 3ఏ ప్రతిపాదనలను ఈ నెల 4వ తేదీన పంపనున్నట్లు వివరించారు. 3ఏ ప్రతిపాదనల రూపకల్పనలో జాప్యం అనేది లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రక్రియ పూర్తికి కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. విజయవాడ, నందిగామ డివిజన్ల పరిధిలోని మైలవరం, జి.కొండూరు, కంచికచెర్ల, వీరుళ్లపాడు మండలాల్లో భూ సేకరణకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. తుపాను కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ సోమవారం పరిశీలించారు. కంచికచర్ల మండలంలో సైదాపురంలో పత్తి చేలను, పరిటాల గ్రామంలో వరి పొలాలను పరిశీలించి, పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# ఆన్ లైన్ ప్లాట్ ఫామ్ ద్వారా నిరంతర భ్యాసం వర్క్ షాప్



**మొవ్వ మేజర్ న్యూస్ :** మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వం డిగ్రీ, పీజీ కళాశాలలో పీఎం ఉష సౌజన్యంతో నిర్వహించబడుతున్న "ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా నిరంతర అభ్యాసం"వర్క్ షాప్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మాధవి అధ్యక్షతన ఈ ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ టి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా హాజరైన డి.శేష సాయి అనిల్, ప్రాజెక్ట్ మేనేజర్, యాక్సెస్ పాయింట్ సాఫ్ట్వేర్ ప్రైవేట్ లిమిటెడ్ విజయవాడ వారు మాట్లాడుతూ నేటి వేగంగా అభివృద్ధి చెందుతున్న విద్యా రంగంలో, నిరంతర అభ్యాసం వ్యక్తిగత, వృత్తిపరమైన వృద్ధికి మూలస్తంభంగా మారింది. "ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా నిరంతర అభ్యాసం" అనే వర్క్‌షాప్ విద్యార్థులు, అధ్యాపక సభ్యులకు విద్యా, నైపుణ్య-ఆధారిత అవకాశాలను విస్తరించడంలో డిజిటల్ సాధనాలు, ఇ-లెర్నింగ్ వనరుల పరివర్తన సామర్థ్యాన్ని హైలైట్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ కింద, ఈ కార్యక్రమం జీవితాంతం అభ్యాసకులను సృష్టించడానికి సాంకేతికత, విద్య కలిసే వాతావరణాన్ని పెంపొందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. డిజిటల్ లెర్నింగ్ చొరవలు వంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు నాణ్యమైన విద్యకు ప్రాముఖ్యతను పునర్నిర్వచించాయి, వశ్యత, చేరిక, ప్రపంచ సహకారాన్ని సాధ్యం చేశాయి. ఈ వర్క్‌షాప్ పాల్గొనేవారిని స్వీయ-వేగవంతమైన అభ్యాసం, పాఠ్యాంశాలను మెరుగుపరచడం, నైపుణ్య పురోగతి కోసం అటువంటి ప్లాట్‌ఫారమ్‌లను సమర్థవంతంగా ఉపయోగించుకునేలా జ్ఞానాన్ని సన్నద్ధం చేయడానికి ప్రయత్నిస్తుంది. ఆచరణాత్మక సెషన్‌లు, నిపుణుల చర్చలు, ఇంటరాక్టివ్ ప్రదర్శనల ద్వారా, పాల్గొనేవారు ఆన్‌లైన్ అభ్యాసాన్ని సాధారణ ఉన్నత విద్యా పద్ధతుల్లోకి అనుసంధానించడానికి పద్ధతులను అన్వేషిస్తారు. నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి సంస్కృతిని పెంపొందించడం దీని ప్రధాన లక్ష్యం, ఇది విద్యావేత్తలు, విద్యార్థులు ఉద్భవిస్తున్న జ్ఞాన ధోరణులు, వినూత్న బోధనలు, అంతర్-విభాగ అభ్యాసంతో అనుసంధానించబడటానికి శక్తినిస్తుంది. డిజిటల్ అభ్యాస పర్యావరణ వ్యవస్థలను స్వీకరించడం ద్వారా, ఉన్నత విద్య మరింత అనుకూల, విద్యార్థి-కేంద్రీకృత, భవిష్యత్తు-సన్నద్ధమైన నమూనా వైపు పయనించగలదు. డిజిటల్ నైపుణ్యం, జ్ఞాన-ఆధారిత భారతదేశం యొక్క జాతీయ దృక్పథానికి అనుగుణంగా, డిజిటల్ సాధికారత, జీవితాంతం అభ్యాసాన్ని ప్రోత్సహించడానికి కళాశాల యొక్క నిబద్ధతను ఈ వర్క్‌షాప్ తెలియజేయబడింది."ఇ-లెర్నింగ్ అనేది కేవలం ఒక దశ కాదు, ఇది భవిష్యత్తులో విద్యకు ప్రధాన ఆధారం"అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కేర్ మంజుల అధ్యాపకులు, డాక్టర్ ఎల్ వి కృష్ణారావు, బి శివ నాగేశ్వరరావు, జగదాంబిక, డాక్టర్ వై సునీత, డాక్టర్ ఏవివి మల్లేశ్వరమ్మ, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఒకే ఆరోగ్యం (వన్ హెల్త్) అవగాహన కార్యక్రమం ప్రారంభం

**పోస్టర్ ఆవిష్కరించి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ**

**జంతు సాంక్రమిక వ్యాధుల నివారణే లక్ష్యం**

**3-9 వరకు అవగాహన వారం**



**విజయవాడ మేజర్ న్యూస్ :** జంతువుల నుంచి సంక్రమించే వివిధ వ్యాధులను నివారించాలన్న లక్ష్యంతో ఒకే ఆరోగ్యం (వన్ హెల్త్) అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఒకే ఆరోగ్యం (వన్ హెల్త్) కార్యక్రమాన్ని పోస్టర్ ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం నవంబర్ మూడవ తేదీని వన్ హెల్త్ డే గా జరుపుకుంటారని చెప్పారు. బర్డ్ ఫ్లూ, రేబిస్, కోవిడ్ వంటి వ్యాధులు జంతువుల నుంచి మనుషులకు సంక్రమిస్తాయని, అలాంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో వారం రోజులపాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వైద్య, ఆరోగ్య, పశుసంవర్ధక, వ్యవసాయ, పర్యావరణ, విద్యా శాఖల తో సమావేశాలు, క్షేత్రస్థాయి పర్యటనలు, సదస్సులు, పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తారని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ, జంతువుల ఆరోగ్యం పై కూడా అవగాహన కల్పిస్తారని చెప్పారు.

జంతువుల నుంచి వ్యాధుల సంక్రమించకుండా కింది నివారణ చర్యలు చేపట్టాలన్నారు. :

- పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా టీకా మందులు ఇప్పించాలి.
- వారానికి ఒకసారి స్నానం చేయించాలి.
- కుక్కలకు తప్పనిసరిగా నట్టాల మందులు తాగించాలి.
- ఎలుకలను మన పరిసరాల్లో లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- చిలుకలతో, పక్షులతో అతి సన్నిహితంగా మెలగరాదు.
- పశువులకు టీకా మందులు వేయించాలి.
- చనిపోయిన పశువులను సున్నపు గుంతలలో లోతుగా పాతి పెట్టాలి.

ఈ కార్యక్రమం ద్వారా ఇటు మానవులకు, జంతువులకు, పర్యావరణానికి కూడా ప్రయోజనం ఉంటుందన్నారు.

మానవులకు: మెరుగైన ఆరోగ్యం, వ్యాధి వ్యాప్తి తక్కువగా ఉండడం.

జంతువులకు: మెరుగైన ఉత్పాదకత, సురక్షితమైన ఆహారం, జీవవైవిధ్యం.

పర్యావరణానికి: ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థలు, స్థిరమైన సహజ వనరులు, వ్యాధుల వ్యాప్తి తగ్గుదల వంటి ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెసి ఎస్. ఇలక్కియ, డిఆర్ఓ ఎం.లక్ష్మీ నరసింహం, డిఎంహెచ్వో సుహాసిని, డీఈవో సుబ్బారావు, డాక్టర్ సమీర పాల్గొన్నారు.

# కొండపల్లి కీర్తికి ఎస్పీఏ చేయూత !

## హస్తకళలు, పర్యాటక అభివృద్ధిలో ప్రతిష్టాత్మక సంస్థ భాగస్వామ్యానికి చొరవ

## జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్‌టీఆర్ జిల్లా, నవంబర్ 3, మేజర్ న్యూస్ :** జిల్లాలోని కొండపల్లి ప్రాంతంలో హస్తకళలు, పర్యాటకరంగ అభివృద్ధికి చేస్తున్న కృషిలో భాగంగా కొండపల్లి బొమ్మల ఎక్స్‌పీరియన్స్ సెంటర్ అభివృద్ధిలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (ఎస్‌పీఏ-విజయవాడ) సంస్థ భాగస్వామ్యానికి చొరవ చూపుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. సోమవారం కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. కలెక్టరేట్‌లో ఎస్‌పీఏ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంతో పాటు దేశ, విదేశాలలో ప్రత్యేక గుర్తింపు పొందిన కొండపల్లి బొమ్మల ఔన్నత్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా, భవిష్యత్తు తరాలకు వారసత్వ సంపదగా అందించేలా చేపట్టిన ఎక్స్‌పీరియన్స్ సెంటర్ తోరణం (ఆర్చ్) అభివృద్ధితో పాటు కొండపల్లిని ఒక మోడల్ గ్రామీణ సృజనాత్మక ఆర్థిక కేంద్రంగా మార్చడానికి అవసరమైన ఆర్కిటెక్చర్, ప్లానింగ్‌కు సంబంధించి సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. జిల్లా అధికార యంత్రాంగం, ఎస్‌పీఏ భాగస్వామ్యం కొండపల్లి బొమ్మలకు కొత్త వైభవం తేవడంతో పాటు యువత నేతృత్వంలోని కొత్త ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన, బ్రాండింగ్, ఎస్‌హెచ్‌జీ వ్యవస్థాపకత వంటి వాటికి ఉపయోగపడుతుందన్నారు. వన్ డిస్ట్రిక్ట్ - వన్ ప్రొడక్ట్ (ఓడీపీడీ) కింద కొండపల్లి బొమ్మల కళాకారుల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దడంతో పాటు ఈ కళను తరతరాలకు వారసత్వ సంపదగా అందించేందుకు కృషిచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. దీనిపై ఎస్‌పీఏ ప్రతినిధులు స్పందిస్తూ తమ సంస్థ డైరెక్టర్ వారి సలహాలు సూచనలు, మార్గనిర్దేశనం మేరకు నిపుణులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు, సవివర నివేదిక రూపకల్పనకు కృషిచేస్తామని తెలిపారు. కొండపల్లి కోటను కూడా పర్యాటకం పరంగా మరింత అభివృద్ధి చేయడంపైనా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ఎస్‌పీఏ అసిస్టెంట్లు ప్రొఫెసర్లు డా. ఆర్‌ఎన్‌ఎస్ మూర్తి, డా. డి.జగత్ కుమారి పాల్గొన్నారు.

# సూఫీ సేవా సదన్‌కు అండగా ఉంటాం





**ఏ కొండూరు, మేజర్ న్యూస్:** సూఫీ సేవా సదన్ కు అండగా ఉంటామని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ( చిన్ని) అన్నారు. సూఫీ సేవా సదన్ ట్రస్ట్ కార్యాలయం హెచ్ బి కాలనీ భవానిపురం విజయవాడలో సోమవారం 20 వార్షికోత్సవం సందర్భంగా సూఫీ సేవాసదన్ ట్రస్ట్, తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సూఫీ సదన్ కాషాన ఏ రహమత్ ట్రస్ట్ ద్వారా కుల మతాలకతీతంగా సుమారుగత 20 సంవత్సరాల నుంచి నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహా సహకారాలు అందిస్తున్న సూఫీ సేవా సదన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మొహమ్మద్ ఫైజాన్ కు అభినందించారు. ఈ సూఫీ సేవా సదన్ ట్రస్ట్ ద్వారా ఎంతోమందికి విజయవాడ పార్లమెంట్ పరిధిలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కళ్ళజోళ్ళు పంపిణీ కంటి ఆపరేషన్లు వీటితోపాటు మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న సూఫీ సేవా సదన్ కు అండగా ఉంటామన్నారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ సేవ సదన్ ద్వారా నిరుపేద ప్రజలకు సహా సహకారాలు అందించడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ షేక్ మొహమ్మద్ ఫైజాన్ మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ చిన్ని కేసినేని ఫౌండేషన్ ద్వారా విజయవాడ పార్లమెంట్ పరిధిలో గత నాలుగు సంవత్సరాల నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ నిరుపేదలకు అండగా నిలిచారన్నారు. తాము ఏర్పాటు చేసిన ట్రస్టుకు అండగా ఉంటామని చెప్పడం ఎంతో శుభపరిణామం అన్నారు. అనంతరం ఎంపీ కేసినేని శివనాథ్ చిన్ని కు ట్రస్ట్ చైర్మన్ షేక్ మొహమ్మద్ ఫైజాన్ పూలదండలతో శాలువలతో ఘనంగా సత్కరించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షు లు, కే డి సి సి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం టిడిపి నేతలు జంపాల సీతారామయ్య, కే రఘురామరాజు, వై రమణ, హసన్ భాష, ఎస్ దేవ దత్తు, నర్రా వాసు, ప్రముఖ కవి ఖాదర్ మోహిద్దీన్, పి మాధవ్, ట్రస్ట్ చైర్మన్ సోదరులు పలువురు పాల్గొన్నారు.





## భక్తులతో సందడిగా మారిన శివాలయాలు

మొవ్వ మేజర్ న్యూస్ : రెండవ సోమవారం కావడంతో మండలంలోని వివిధ గ్రామాల్లో గల శివాలయాలు తెల్లవారుజాము నుంచే భక్తులతో సందడిగా మారాయి. మండల కేంద్రమైన మొవ్వ శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ భీమేశ్వర స్వామివారి ఆలయంలో మొవ్వ. బుచ్చి రామ రవీంద్రనాథ్ ఠాగూర్ భీమేశ్వర స్వామి వారికి బాలా త్రిపుర సుందరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు తెల్లవారుజాము నుంచే స్వామివారిని దర్శించుకుని దీపాలను వెలిగించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే కూచిపూడి లో గల గంగా బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వేకుము జాము నుంచి భక్తులతో సందడిగా మారింది. అలాగే పెదపూడి, చినముత్తేవి, నిడుమోలు, కాజా, కోసూరు గ్రామాల్లో గల శివాలయాల్లో సందడిగా మారాయి. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## రెడ్డిగూడెం సొసైటీ పరిధిలో ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి



**రెడ్డిగూడెం, నవంబర్ 3, మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు అన్ని విధాలుగ ఏర్పాట్లు పూర్తి చేసిందని రెడ్డిగూడెం పిఎసిఎస్ అధ్యక్షులు ఉయ్యూరు సుబ్బారెడ్డి అన్నారు. శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సహకారంతో, రెడ్డిగూడెం పీఎసీసీఎస్ అధ్యక్షులు ఉయ్యూరు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ప్రధాన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు. ప్రభుత్వం పూర్తిగా రైతు పక్షంగా పనిచేస్తోందని రెడ్డిగూడెం, నాగులూరు, రంగాపురం కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు పూర్తయ్యాయని. ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తాం అని సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. ధాన్యం రకాల వారీగా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరలు ఈ విధంగా ఉన్నాయి. ఏ గ్రేడ్ ధాన్యం – క్వింటాల్‌కు ?2,389, సాధారణ రకం ధాన్యం – క్వింటాల్‌కు ?2,369, రైతులు తమ ధాన్యాన్ని సమీప కేంద్రాల్లో విక్రయించలని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా జరిగేలా పిఎసిసిఎస్ సిబ్బంది కృషి చేస్తున్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.

# మైనర్ పేరుతో దొంగ రిజిస్ట్రేషన్ రద్దు చేయండి

### జిల్లా కలెక్టర్‌కు రైతు యానాల కోటేశ్వరరావు ఫిర్యాదు



**పెనుగంచిప్రోలు నవంబర్ 3 మేజర్ న్యూస్ :** మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో సర్వే నంబర్ 436/6 లో మైనర్ గార్డెన్ పేరున నిబంధనలకు విరుద్ధంగా విక్రయించిన భూమి దస్తావేజును రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ కు పి జి ఆర్ ఎస్ ద్వారా ఆ గ్రామ రైతు యానాల కోటేశ్వరరావు ఫిర్యాదు ద్వారా కోరారు. జిల్లా కలెక్టర్ సంబంధిత రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ జిల్లా అధికారిని విచారణ కొరకు ఆదేశించడం జరిగింది. దీనికి సంబంధించిన వివరాలను కోటేశ్వరరావు మీడియాకు ప్రకటించారు. తన ముత్తాతగా ఉన్న యానాల కృష్ణయ్య నుండి సంక్రమించిన ఆస్తి వారి కుటుంబ సభ్యులు కాకుండా సంబంధం లేని వ్యక్తి నకిలీ దస్తావేజున సృష్టించి మా కుటుంబ వారసులలో లేనటువంటి వారి పేరున మైనర్ గార్డెన్ తో రిజిస్ట్రేషన్ చేసి సొమ్ము చేసుకోవడం జరిగిందని, ఆ తరువాత ఈ విషయము తెలియక మరో ఇద్దరు క్రయవిక్రయాలు జరుపుకోవటం జరిగిందని వివరించారు. ఇటీవల గ్రామంలో రి సర్వే కార్యక్రమాన్ని రెవెన్యూ యంత్రాంగం చేపట్టిన సందర్భంలో నాకు అనుమానం కలిగి ఆరా తీయగా మా పూర్వీకుల ఆస్తిని సంబంధం లేని వ్యక్తులు అనుభవిస్తున్నారని తెలుసుకొని పి జి ఆర్ ఎస్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గతంలో మా భూమిని అక్రమంగా అనుభవిస్తూ మరికొంత భూమి తగ్గిందనే షాక్ తో రెవెన్యూ సర్వే పేరుతో పలు రకాల ఇబ్బందులకు గురి చేశారని దానిపై రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు కూడా గుడ్డిగా వారికే సేకరించి తనకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్ట ప్రకారం మైనర్ ఆస్తిగా వక్రీకరించటం అలాగే విక్రయించటం చెల్లదని అలా చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చని ఇటీవల భారత సుప్రీంకోర్టు కూడా స్పష్టమైన ఉత్తర్వులను ఇచ్చి ఉన్నారు. మైనర్ గార్డెన్ పేరుతో విక్రయించిన దస్తావేజుతోపాటు నేడు రెవిన్యూ రికార్డులలో ఉన్న నమోదు దగ్గుపాటి నాగమణి పేరును తొలగించి మా పూర్వీకుల ఆస్తికి తానే వారసుడిగా ఉన్నందున ఆ భూమిని కూడా తన పేరున ఎక్కించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## మార్కెట్ యార్డ్ ఆదాయానికి గండి కొడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు

### చైర్మన్ అనంతలక్ష్మి వెల్లడి



**పెడన, మేజర్ న్యూస్ :** వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఖాతాయానికి గండికోటి ప్రయత్నాలు ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్ భీముని అనంతలక్ష్మి హెచ్చరించారు. ఈ మేరకు ఆమె మార్కెట్ యార్డ్ లో సోమవారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో ఏఎంసీ స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ మురళీ కృష్ణ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ సిబ్బంది సెక్రటరీ మురళీకృష్ణతో కలిసి పరిధిలోని చెక్‌పోస్టులను సోమవారం పరిశీలించామన్నారు. ఈ క్రమంలో గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు చెక్‌పోస్ట్ వద్ద మార్కెట్ చార్జీలు చెల్లించకుండా వెళ్తున్న ధాన్యం లారీని అధికారులు అదుపులోకి తీసుకుని మార్కెట్ యార్డుకు తరలించామని పేర్కొన్నారు. మార్కెట్ యార్డ్ ఆదాయానికి గండి కొట్టే ఎవరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. చెక్‌పోస్టుల పనితీరును తరచుగా పరిశీలిస్తానని, రైతుల హితాన్ని దృష్టిలో ఉంచుకుని యార్డ్ ఆదాయం సక్రమంగా రాబట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అందెల రవళులతో మార్మోగిన కూచిపూడి



**మొవ్వ మేజర్ న్యూస్ :** ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన చక్రవర్తి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు నాట్య క్షేత్రమైన కూచిపూడి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన కూచిపూడి నాట్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి నాట్య కళాపీఠం విద్యార్థులతోపాటు హైదరాబాద్, కాకినాడకు చెందిన విద్యార్థులు సైతం నాట్యం చేయాలని ప్రదర్శించారు. చాగంటి కోటేశ్వరరావు మనుమరాలు శ్రీకరి(కాకినాడ) ప్రదర్శించిన రామాయణ శబ్దం ప్రదర్శించి అబ్బురపరిచింది. పర స్త్రీ వ్యామోహంలో పడితే



ఎంతటి గొప్పవారైనా నాశనం అయిపోవాల్సిందేనని, అలాగే అపాత్రదానంఎంత ప్రమాదమైనదోనన్న నీతిని తెలియచెప్పినమోహిని భస్మాసులను నృత్యనాటకాన్ని కూచిపూడి శ్రీ సిద్దేంద్రయోగి నాట్య కళా పీఠం ఉప ప్రధానాచార్యులు డాక్టర్ చింతా రవి బాలకృష్ణ నృత్య దర్శకత్వంలో నిర్వహించారు. భస్మాసురునిగాజల్లూరి శరణ్యమోహినిగా ముళ్ళపూడి ఈశ్వరి, శివునిగా నూరుకుర్తియశ్రీ,, విష్ణుమూర్తిగా పేరచరిత శ్రీ, లక్ష్మీదేవిగాపాగోలు తపస్విని, పార్వతిగామోతుకూరిభువన లతోపాటు పలువురు ప్రమదగణాలు, చెలికత్తెలుగా నర్తించారు. హైదరాబాద్ విద్యార్థినిలలితతక్కువేమి మనకు,మండూకశబ్దం, జయ జయ దుర్గే, తాండవ గణపతి, చెలియరో నేనేమి జావళి, కూచిపూడి ప్రాశస్త్యం అంశాలను ప్రదర్శించారు.



# శ్రీ చైతన్య పాఠశాలలో ఉచిత కంటి, దంత వైద్య పరీక్షల నిర్వహణ







**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య కృష్ణలంక శాఖలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా "ఫిట్ ఇండియా" అనే వినూత్న కార్యక్రమం నిర్వహించి, ఆరోగ్య ప్రాముఖ్యతను విద్యార్థులకు అవగాహన కలిగించి విద్యార్థులందరికి ఉచిత కంటి, దంత పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాధాన్యాన్ని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు నేటి విద్యార్థులు అందరు పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటే భావి భారత దేశం మొత్తం ఆరోగ్య వంతమైన దేశమౌతుందని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న పెద్దల నానుడి సత్యమౌతుంది. ఆరోగ్యమయ జీవితాన్ని పిల్లలకు అందించే సదుద్దేశ్యంతో శ్రీ చైతన్య విద్యాసంస్థలతోపాటు, ఆరోగ్యం పట్ల శ్రద్ధాశక్తులు కలగ చేస్తున్నారు అని చదువుతోపాటు, ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో యూనిటి డెంటల్ క్లినిక్ డాక్టర్ బి.లక్ష్మణరావు మ్యాక్స్ విజన్ ఐ సూపర్ స్పెషాలిటి హాస్పటల్ డాక్టర్ పాషా, నాగేశ్వర రావు విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు, దంత పరీక్షలు నిర్వహించి, తీసుకోవలసిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ.జి.యం. యం మురళి కృష్ణ, ఆర్ఐ జె.రాజేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ సి హెచ్ సురేష్ బాబు, ఇన్‌చార్జులు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు ఆరోగ్యమయ జీవన ప్రాధాన్యాన్ని తెలియజేశారు.


# ప్రతి రైతుకు ఎకరాకు 30 వేలు నష్టపరిహారం చెల్లించాలి





**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మొంథా తుఫాను కారణంగా జరిగిన పంట నష్టాన్ని ఇబ్రహీంపట్నం మండలంలో చిలుకూరు, దాములూరు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్, చిలుకూరు గ్రామ సర్పంచ్ గొంది సురేష్ లు దెబ్బతిన్న వరి,ప్రత్తి, పంటకు నోచుకోని పొలాలను సోమవారం పరిశీలించారు. మొంథా తుఫాను ధాటికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వెంటనే వారికీ నష్ట పరిహారం ఒక ఎకరాకు 30 వేల రూపాయలు వరకు చెల్లించాలని బొర్రా కిరణ్ డిమాండ్ చేశారురాష్ట్రంలో ఉచిత పంట బీమా పథకానికి దిక్కులేదు అని,గత వైసిపి పాలనలో మూడేళ్లు బీమా ఇవ్వలేదు అని అదే బాటలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం సైతం ఉచిత భీమా అమలు చేయక పోవటం రైతుల దురదృష్టము అని అన్నారు.ఈ సందర్భంగా బొర్రా కిరణ్, గొంది సురేష్ మాట్లాడుతూ, తుఫాను బీభత్సం సృష్టించిందని,ఎక్కడ చూసినా పంటలు నేలమట్టం అయ్యాయన్నారు. అసలే రైతులు అప్పుల్లో ఉన్నారని, ఇప్పుడు తుపాను మరింత ఇబ్బందులు తెచ్చిపెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తుఫాను కారణంగా రైతులు సర్వం కోల్పోయారు అని,పండించిన పంట నష్టపోవడం, ఇప్పటికే సుమారుగా 1000 ఎకరాలు పైగా ట్రాక్టర్ వ్యవసాయం చేసుకొని తయారు చేసుకొన్న పొలాలు లో వరద నీరు నిలిసి ఉండటం వలన పంటలు వేయలేక రైతులు ఆవేదనను వ్యక్తం చేశారు.ఒక్కో ఎకరాకు రైతు దాదాపు కౌలు, నాగలి వ్యవసాయం తో కలిపి 25 వేల రూపాయలు ఇప్పటికే రైతులు పెట్టుబడి పెట్టి యున్నారు అని అన్నారుపంట నష్టపోయిన రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ.30 వేల చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలన్నారు.తడిసిన ధాన్యాన్ని కటింగ్ లేకుండా కొనాలని డిమాండ్ చేశారు.నల్లగింజ, తేమ ఉన్నా, రైసుమిల్లర్లు వెనక్కి పంపకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారుఅలాగే తడిసిన పత్తి ని కూడా సిసిఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పత్తి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రకటనలు చేయకుండా అన్నదాతలను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ ద్వారా డిమాండ్ చేస్తున్నాం అని బొర్రా కిరణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అక్కల ప్రసాద్, చెరుకు ఆనందరావు, సిమ్మసర్తి శ్రీనివాస్, బొజ్జగాని మురళీకృష్ణ, యలమంచిలి. కోటేశ్వరరావు, ఎం లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వారం రోజులపాటు ఆరోగ్య దినోత్సవం అవగాహన కార్యక్రమాలు




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో వారం రోజులపాటు ఆరోగ్య దినోత్సవం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఒకే ఆరోగ్య దినోత్సవం అవగాహన వారోత్సవాలపై రూపొందించిన ఫ్లెక్సీని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 3 వ తేదీ సోమవారం నుండి 9వ తేదీ వరకు ఒకే ఆరోగ్యం వారోత్సవాలపై అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. ఇందులో భాగంగా ఈనెల 4 వ తేదీన జునోటిక్ జబ్బులపై పశుసంవర్ధక శాఖ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈనెల 5వ తేదీన అన్ని పాఠశాలలు, కళాశాలల్లో జీవవైవిధ్యం, ఆహార భద్రతపై పోటీలు చర్చలు ఔట్రీచ్ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈనెల 6 వ తేదీన పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ఈనెల 7వ తేదీన కీటకాల ద్వారా మంచినీటి ద్వారా వ్యాప్తి చెందే జబ్బుల పై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ఈనెల 8వ తేదీన ఏ.యం.ఆర్ దినంగా పాటించి యాంటీబయాటిక్ మందుల వాడకంపై ఆరోగ్య సిబ్బందికి ఫార్మసిస్టులకు, జంతు ప్రేమికులకు అవగాహన కలిగించాలన్నారు.ఈనెల 9వ తేదీన నివేదికలు డాక్యుమెంటేషన్లను సిద్ధం చేసి సమీక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో వైద్య ఆరోగ్యశాఖ తోపాటు పశుసంవర్ధక శాఖ విద్యాశాఖ కాలుష్య నియంత్రణ మండలి కలిసికట్టుగా భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ హరిహిం జాహీద్, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి ఆర్డిఓ కే.స్వాతి తదితర అధికారులు పాల్గొన్నారు.



## దివ్యాంగ విద్యార్థులకు లాప్ టాప్‌ల అందజేత

**విజయవాడ మేజర్ న్యూస్ :** విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో దివ్యాంగ విద్యార్థులకు లాప్ టాప్‌లను కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అందజేశారు. రూ.1,40,000ల విలువైన నాలుగు ల్యాప్టాప్‌లను పీహెచ్ డి, డిగ్రీ, బీటెక్ చదివే వినికిడి లోపం, కంటి చూపు సమస్య, శారీరక వైకల్యం గల విద్యార్థులకు అందజేశారు. ఉన్నత విద్య అభ్యసించే దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని, అందులో భాగంగా విద్యార్థులకు లాప్టాప్ లు అందజేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ చెప్పారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎస్. ఇలక్కియ, డిఆర్ఓ ఎం. లక్ష్మీనరసింహం, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## 7న హాకీ శతాబ్ది వేడుకలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** భారతదేశంలో హాకీ క్రీడ ప్రారంభమై 100 సం.లు పూర్తవుతున్న సందర్భంగా హాకీ శతాబ్ది వేడుకలకు జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ శ్రీకారం చుట్టారు. కృష్ణా జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం మచిలీపట్నం కలెక్టరేట్‌లోని మీకోసం సమావేశ మందిరంలో హాకీ శతాబ్ది వేడుకల గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హాకీ భారతదేశపు గర్వకారణమైన జాతీయ క్రీడగా నిలిచిందన్నారు. జిల్లాలో హాకీ అభివృద్ధి కోసం అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. హాకీ కృష్ణ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో గుడూరు జెడ్.పీ. హై స్కూల్‌లో నవంబర్ 7న శతాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, ఆర్డిఓ స్వాతి, సి ఐ శ్రీను, హాకీ కృష్ణాజిల్లా అసోసియేషన్ అధ్యక్షులు సన్నిధి నాగసాయి శ్రీనివాస్, కార్యదర్శి శ్రవణం హరి కృష్ణ, కోశాధికారి పి.ఎస్. విఠల్, సభ్యులు యోగానంద, వేముల కృష్ణ, జ్యోతి, మంజు, మనోహర్, కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వ స్వాములకు సద్ది



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు శ్రీ గంగానమ్మ దేవస్థానంలో జరిగిన దేవస్థాన ప్రతిష్టలో భాగంగా అయ్యప్ప స్వాములు, భవానీలు, శివ మాలధారులకు స్థానిక వేణుగోపాల స్వామివారి ఆలయంలో సోమవారం సద్ది(భోజనం) నిర్వహించారు. ఆలయ అభివద్ధి కమిటీ నిర్వాహకులు ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కొసరాజు బాపయ్యచౌదరి, నెహ్రూ పశువులసంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు, కార్యదర్శి ఈడ్పుగంటి ఉమా, మురాల నరేష్ తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999